ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

ఎడిటర్ : నాగేంద్ర పేజీలు : 4 సంపుటి : 1 - సంచిక 232 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ సోమవారం 2- 12 - 2024 వెల-6

మహా సీఎం రేసు నుంచి
తప్పుకున్న ఏక్ నాథ్ షిండే!

ఇప్పటికీ తేలని మహా సీఎం పంచాయితీ

రేపటితో తెరపడే అవకాశం

బీజేపీ హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటానన్న షిండే

ఫడ్నవీస్ కు తొలగిన అడ్డంకి!

2లో

నంద్యాల జిల్లాలో ధాన్యానికి గడ్డు కాలం ఏర్పడింది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ధాన్యం ధరలు భారీగా పతనమయ్యాయి. వ్యాపారులందరూ సిండికేట్ గా మారి రైతులను నట్టేట ముంచుతున్నారు. 78 కేజీల ధాన్యం బస్తా రూ 1400 నుంచి 1500 లోపు కొనుగోలు చేస్తూ వ్యాపారులు అందిన కాడికి దండుకుంటున్నారు. దీంతో అన్నదాతల పరిస్థితి దయనీయంగా తయారైంది. విచిత్రం ఏంటంటే ధాన్యం ధరలు భారీగా పతనమయినప్పటికీ బియ్యం ధరలు మాత్రం

ధాన్యం ధరలు భారీగా పతనం

78 కేజీల బస్తా రూ 1400 నుంచి 1500

అయినా మండుతున్న బియ్యం ధరలు

సిండికేట్ గా మారి రైతుల నడ్డి విరుస్తున్న దళారులు

దళారి వ్యవస్థలో రైతన్నకు గిట్టు బాటు ధర దక్కేదెన్నాడు ?

జోక్యం చేసుకొని ప్రభుత్వ పెద్దలు

ధాన్యం ధరలు తగ్గడానికి కారణం ప్రభుత్వ నిర్ణయమా? దళారుల ఇష్ట రాజ్యమా?

తీవ్రంగా నష్టపోతున్న అన్నదాతలు

కొనబోతే కొరివి ..అమ్మబోతే అడవిలా రైతుల పరిస్థితి

ప్రకటనలకే పరిమితమవుతున్న ప్రభుత్వ మద్దతు ధర

ఊసే లేని ధాన్యం కొనుగోలు కేంద్రాలు

బండి ఆత్మకూరుడిసెంబర్ 01, (రిపబ్లిక్ న్యూస్)

-మిగతా2లో

హైదరాబాద్‌లో మరో మోసం వెలుగులోకి వచ్చింది. ట్రావెల్స్ విహార యాత్రల పేరుతో ఓ మాయగాడు భారీ మోసం చేశాడు. కేటుగాడి మాటలు నమ్మి డబ్బులు పోగొట్టుకున్న బాధితులు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించారు.

హైదరాబాద్: హైదరాబాద్‌లో మరో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. పర్యాటక క్షేత్రాలకు పంపిస్తామని ఓ సంస్థ బాధితులను మోసం చేసింది. ఈ సంఘటన హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో బయటపడింది. బాధితులను మోసం చేసి భారీగా వసూళ్లకు ఓ కేటుగాడు పాల్పడ్డాడు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ మోసం బయటకు వచ్చింది. పోలీసుల విచారణలో విస్తుపోయే విషయాలు బయటకు వచ్చాయి. వివరాల్లోకి వెళ్తే.. ఉప్పల్‌లో ఉండే శ్రీ గాయత్రి టూర్స్ అండ్ ట్రావెల్స్ సంస్థ విహార యాత్రల పేరుతో సుమారు 15 కోట్ల మేర భారీ మోసానికి పాల్పడింది. ప్రముఖ పుణ్యక్షేత్రాల పేరుతో శ్రీ గాయత్రి టూర్స్ ట్రావెల్స్ భారీగా ఆఫర్లను ప్రకటించింది. పలు ఆఫర్ల పేరుతో కోట్లల్లో వసూళ్లకు పాల్పడింది. ఉప్పల్ కళ్యాణపురిలో భరత్ కుమార్ అనే వ్యక్తి శ్రీ గాయత్రి టూర్స్ ట్రావెల్స్ నిర్వహిస్తున్నారు.మానససరోవరం, ఇతర టూర్స్ పేరిట సోషల్ మీడియాలో భారీగా పబ్లిసిటీ చేసుకుంటూ గత ఐదేళ్ల నుంచి దాదాపు రూ. 15 కోట్లను శ్రీ గాయత్రీ ట్రావెల్స్ నిర్వాహకుడు భరత్ కుమార్ వసూళ్లు చేశాడు. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక తమిళనాడుకు చెందిన యాత్రికుల వద్ద భారీగా వసూళ్లకు పాల్పడ్డాడు. ఇప్పుడు.. అప్పుడు అంటూ గత మూడేళ్ల నుంచి కరోనా పేరు చెప్పి మాయగాడు తప్పించుకు తిరుగుతున్నాడు.బాధితుల నుంచి తీసుకున్న డబ్బులు ఇవ్వకపోవడం, మాయమాటలు చెబుతూ రేపు మాపంటూ టూర్‌లకు వెళ్తారని నిర్వాహకుడు మోసం చేశాడు. ఒక్కొక్కరి నుంచి రూ. 2 నుంచి రూ. 3 లక్షల వరకు వసూళ్లు చేశాడు. ఈ కేటుగాడి చేతిలో సుమారు 500 మందికి పైగా బాధితులు మోసపోయారు. మోసపోయామని గ్రహించిన బాధితులు ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నిర్వాహకుడు భారత్ కుమార్ శర్మను ఉప్పల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అయిన భరత్ కుమార్ బెయిల్‌పై బయటకు వచ్చి మళ్లీ యాత్రల పేరిట వసూలు చేస్తున్నాడని బాధితులు ఆరోపణలు చేస్తున్నారు. భరత్ కుమార్‌ను వెంటనే అరెస్ట్ చేసి తమకు న్యాయం చేయాలని ఉప్పల్ పోలీస్ స్టేషన్ ముందు బాధితుల ఆందోళన చేపట్టారు.

కొత్త జిల్లా కేంద్రాల్లో ఇంకా బాలారిష్టాలే

అడ్డగోలుగా విభజించి వదిలేసిన జగన్

కనీస సౌకర్యాలూ సమకూర్చని వైనం

అద్దె భవనాల్లోనే ప్రభుత్వ కార్యాలయాలు

నిర్మాణానికి భూసేకరణా చేయలేదు

నిధులు ఇస్తామని మొండిచేయి

చాలా చోట్ల ఫర్నిచర్ కూడా ఇవ్వలేదు

ఇరుకు గదుల్లోనే విధుల నిర్వహణ

తగినంత సిబ్బందినీ కేటాయించలేదు

ఇన్‌చార్జి అధికారులతోనే పాలన

ఏపీ వక్ఫ్ బోర్డు రద్దు ..

ఆదేశాలు జారీ చేసిన సర్కార్

ఎదురుచూస్తున్న వారికి చంద్రబాబు భరోసా

నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

వచ్చే నెలలో కొత్తవి మంజూరు

చేర్పులు, మార్పులకు అవకాశం

అన్ని పథకాలకూ అదే ప్రామాణికం

వివరాలు 2లో

2లో

ధాన్యానికి గడ్డు కాలం !

ఆకాశాన్ని అంటుతున్నాయి. ఒక క్వింట బియ్యం రూ 3 వేల నుంచి రూ 4 వేల వరకు అమ్ముతున్నారు. ఇదే కాక బ్రాండ్ రైస్ పేరుతో 10 కేజీలు,25 కేజీల ప్యాకెట్ లను రూ 5 వేల వరకు అమ్ముతున్నారు. ఈ క్రమంలో

ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతన్న.. నేను పండించిన ధాన్యం ఇంత ధరకు మాత్రమే అమ్మగలనని నేటికీ చెప్పలేక పోతున్నాడు. కానీ అదే ధాన్యం కొనుగోలు చేసిన రైస్ మిల్లర్లు, వ్యాపారులు మాత్రం మేము చెప్పిన ధరకే బియ్యం కొనాలి అనే తరహాలో బియ్యం అమ్మకాలు చేస్తున్నారు. పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం వెరసి రేయనక, పగలనక పొలంలో స్వేదం చిందించి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతన్న నాన అవస్థలు పడాల్సి వస్తోంది. కానీ పాలకులు మాత్రం రైతే రాజు.. రైతు లేనిదే రాజ్యం లేదు.. అని ఊక దంపుడు ఉపన్యాసాలతో ఊదరగొట్టడమే తప్ప క్షేత్రస్థాయిలో రైతులు పడే ఇబ్బందులు మాత్రం ప్రభుత్వ పెద్దలకు ఏమాత్రం కనిపించవు. ఎందుకంటే ఇక్కడ దళారులదే రాజ్యం. ధాన్యం వ్యాపారంలో వారు చెప్పిందే వేదం.. చేసేదే శాసనం. దళారులు చెప్పిన ధరకే ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. ఈ పరిస్థితి ఎందుకు వస్తుందంటే మొదటగా రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబెట్టు కునేందుకు స్థలాలు లేవు. ఒకవేళ ఎక్కడో రోడ్ల పైన

నో, పొలాల్లో, కళల్లో అతికష్టం మీద ఆర బెట్టిన ఆ ధాన్యాన్ని నిల్వ చేసేందుకు గోదాములు లేవు. ఇదే అదునుగా భావించిన దళారులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ ఒక బస్తా పై ప్రభుత్వ మద్దతు ధర కంటే సుమారు రూ మూడు, నాలుగు వందల రూపాయలకంటే తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నారు. మరి ముఖ్యంగా రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని వ్యాపారులు తేమ శాతం ఉంది, నల్ల గింజ ఉంది, తాలు గింజ ఉందంటు రకరకాల సాకులు చూపుతు వారు అడిగిన ధరకే ధాన్యం అమ్ముకునే విధంగా రైతులను మాయమాటలతో దగా చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు అండగా నిలవాల్సిన పాలకులు కూడ మౌనం వహించడంతో చేసేదేమీ లేక రైతులు పండించిన ధాన్యాన్ని తక్కువ ధరకే అమ్ముకుంటున్నారు. రైతుల పై వడ్ల వ్యాపారులు ఇంతలా పెత్తనం చేయడానికి వారి పై ఎవరి అజమాయిషీ ఉండదనే ధైర్యం. వారు వ్యాపారం చేయడానికి ఎలాంటి లైసెన్సులు గాని, పర్మిషన్లు గాని అక్కర్లేదు. వారి పైన ఇన్కమ్ టాక్స్ అధికారులు గానీ, విజిలెన్స్ అధికారులు గానీ, రెవెన్యూ అధికారుల తనిఖీలు గానీ, మార్క్ ఫైడ్, సివిల్ సప్లై అధికారులు వంటి ఏ ఒక్క అధికారి కూడ వడ్ల వ్యాపారులపై తనిఖీలు చేసిన దాఖలాలు ఎక్కడ కనిపించవు.దీనికి తోడు వడ్ల వ్యాపారం జీరో వ్యాపారం. వ్యాపారానికి సంబంధించి అధికారికంగా ఏ ఒక్క రషీదు (బిల్లు) కూడా ఉండదు.కేవలం వారి నమ్మకమే వ్యాపార పెట్టుబడి.వ్యాపారులు రైతుల నుంచి లక్షల్లో విలువచేసే ధాన్యం కొనుగోలు చేసిన రైతుకు మాత్రం చిన్న చీటీ ముక్క కూడా ఇవ్వరు.నెల రోజుల తర్వాత డబ్బులు చెల్లిస్తామనే మాట తప్ప.ఆ నెల రోజులు గడిచిన తర్వాత వడ్ల వ్యాపారి దగ్గర డబ్బులు ఉంటేనే చెల్లిస్తారు.. లేకపోతే ఐపి పెట్టి రైతుల నెత్తిన కుచ్చుటోపి పెడతారు.దీంతో ఎంతో మంది

రైతులు ధాన్యం డబ్బులు చేతికి రాక,చేసిన అప్పులు తీర్చలేక చివరకు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు చాలానే ఉన్నాయి.అయిన ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత డబ్బులు ఎగరగొట్టే సంస్కృతి(ఐపి) కొన్ని యేళ్ల నుంచి కొనసాగుతూనే ఉంది.అయినప్పటికీ ప్రభుత్వ అధికారులు మాత్రం ఇలాంటి వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. రైతులు ఎన్ని ఇబ్బందులు పడుతున్న అధికారులు మాత్రం ఇలాంటి విషయాల్లో జోక్యం చేసుకోరు.రైతులకు ఇబ్బంది కలిగితే మాకేంటి అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా ఎన్డీఏ ప్రభుత్వం రైతాంగ సమస్యలపై దృష్టి సారించి ధాన్యముకు గిట్టుబాటు ధరలు కల్పించే విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నంద్యాల జిల్లా రైతాంగం కోరుతున్నారు.

అరకొర వసతులు అద్దె భవనాలు

తిరుపతి: ఎస్పీ ఆఫీసుకు మాత్రమే

తిరుపతి జిల్లాలో ఎస్పీ ఆఫీసు మినహా ఇతర శాఖలకు సొంత భవనాల్లేవు. తిరుపతి జిల్లా ఏర్పాటు కాక మునుపే ఇక్కడ అర్బన్ ఎస్పీ కార్యాలయానికి శాశ్వత భవనం అందుబాటులో ఉంది. దీన్నే వాడుకుంటున్నారు. ఇక కలెక్టరేట్ సహా దాదాపు అన్ని శాఖల కార్యాలయాలూ అద్దె భవనాలు లేక డివిజన్ కార్యాలయాల్లో సర్దుబాటు చేసుకుని నడుస్తున్నాయి. ఏ కార్యాలయ భవనానికీ స్థల సేకరణ జరగలేదు.

టీటీడీ యాత్రికుల కోసం నిర్మించిన పద్మావతీ నిలయం భవన సముదాయాన్ని అద్దె ప్రాతిపదికన కలెక్టరేట్ కోసం కేటాయించారు. ఏడాదికి రూ.1.25 కోట్ల అద్దె చెల్లించేలా టీటీడీ, ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరింది. కలెక్టరేట్ కోసం ఆ భవనాన్ని శాశ్వతంగా కేటాయించేలా గత ప్రభుత్వం ప్రతిపాదించగా... దీన్ని సవాల్ చేస్తూ బీజేపీ నేత భానుప్రకాశ్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. దీంతో ఆ ప్రతిపాదన పెండింగ్‌లో పడింది. ఈ భవనంలోనే చాలా వరకూ కార్యాలయాలు ఏర్పాటయ్యాయి.

దుకాణ సముదాయాలు, కళాశాలలు.. చివరకు సెల్లార్లు, అపార్టుమెంట్లలో కూడా ప్రభుత్వ కార్యాలయాలు! కొన్ని చోట్ల అయితే మరీ ఇరుకు గదుల్లో విధుల నిర్వహణ. కనీస వసతుల్లేవు. ఇలా... ఎన్నెన్నో సమస్యలు. నాడు జగన్ ప్రభుత్వంలో జిల్లాలను అడ్డగోలుగా విభజించి ఏర్పాటు చేసిన కొత్త జిల్లా కేంద్రాలలో ఇదీ దుస్థితి. జగన్ అస్తవ్యస్త పాలనకు సజీవ సాక్ష్యంగా ఉన్నాయి. రెండున్నరేళ్ల క్రితం ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా... రాజకీయ, స్వార్థ ప్రయోజనాల కోసం జిల్లాలను ఇష్టానుసారం విభజించి వదిలేశారు. జిల్లా కార్యాలయాలకు కనీసం సొంత భవనాలు సమకూర్చే ప్రయత్నం కూడా చేయలేదు. కొత్త జిల్లాల కేంద్రాలలో ఒకటీ అరా తప్ప చాలా ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేటు భవనాల్లోనే ఏర్పాటు చేశారు. నిర్మాణానికి కనీసం భూసేకరణ కూడా చేయలేదు. నాడు కార్యాలయాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తామని చెప్పి మరీ జగన్ ప్రభుత్వం మాట తప్పింది. కనీస మౌలిక వసతులు కల్పించలేదు. కొన్ని చోట్ల మరుగుదొడ్లు కూడా లేవు. కార్యాలయాల నిర్వహణకు అవసరమైన నిధులూ మంజూరు చేయలేదు. దీంతో పలు కార్యాలయాల్లో అధికారులు సొంత ఖర్చుతో కుర్చీలు, బెంచీలు సమకూర్చుకోవాల్సిన దుస్థితి. జిల్లాల విభజన సమయంలో ఆయా శాఖలకు అవసరమైనంత మంది సిబ్బందిని నియమించలేదు. జిల్లా స్థాయి అధికారుల నియామకం కూడా చేపట్టలేదు. దీంతో ఇన్‌చార్జి అధికారులతో పాలన నెట్టుకొస్తున్నారు. పలు జిల్లాల కేంద్రాల్లో ఉన్నతాధికారులు స్థానికంగా అందుబాటులో ఉండటం లేదు. ఇలా చెబుతూపోతే ఎన్నో సమస్యలు. జగన్ నిర్వాకం కారణంగా ఇప్పటికీ ఆ సమస్యలు వెంటాడుతున్నాయి.

ఇరుకు గదుల్లో...

అనకాపల్లి జిల్లాలో దాదాపు 35కు పైగా ప్రభుత్వ శాఖల జిల్లా కార్యాలయాలు అద్దె భవనాల్లో ఇరుకు గదుల్లో నడుస్తున్నాయి. సొంత భవనాల్లో నిర్వహిస్తున్న కార్యాలయాలు ఐదులోపే ఉంటాయి. అనకాపల్లి పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న శంకరంలో ఒక ప్రైవేటు కళాశాల భవనాన్ని లీజుకు తీసుకొని కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలను ఏర్పాటు చేశారు. బీసీ సంక్షేమ శాఖ, ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖల కార్యాలయాలు సెల్లార్లలో కొనసాగుతున్నాయి. జిల్లా ఖజానా కార్యాలయం ఒక దుకాణ సముదాయం మూడో అంతస్థులో ఉంది. గృహ నిర్మాణ సంస్థ పీడీ కార్యాలయం ఒక అపార్టుమెంట్‌లో ఏర్పాటు చేశారు. చాలామంది ఉద్యోగులు నేటికీ విశాఖపట్నం, అల్లూరి జిల్లాల నుంచి రాకపోకలు సాగిస్తున్నారు.

పేరుకే జిల్లా కేంద్రం

పాడేరు కేంద్రంగా ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు జిల్లాలో కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, ముఖ్య ప్రణాళికాధికారి, డ్వామా, డీఆర్‌డీఏ, ఉద్యాన శాఖ, ఖజానాధికారి కార్యాలయాలకు మాత్రమే ఫర్నీచర్, ఇంటర్నెట్ సౌకర్యాలు కల్పించారు. ఇతర కార్యాలయాలకు ప్రభుత్వం నుంచి కనీసం బెంచీ, కుర్చీ వంటివి సైతం ఇవ్వలేదు. ఆయా శాఖల అధికారులే సమకూర్చుకున్నారు. తొలుత స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవన సముదాయంలో జిల్లా సహకార సంస్థ, ఆడిట్, అగ్నిమాపక, మైనారిటీ సంక్షేమం, మైనారిటీ ఫైనాన్స్, దివ్యాంగుల సంక్షేమం, రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గదులు కేటాయించారు. తర్వాత వాటిని మినీ స్టేడియానికి మార్చారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి సంబంధించి ఎటువంటి ఏర్పాట్లు చేయలేదు. కలెక్టర్, ఎస్పీ కార్యకలాపాలు మాత్రమే ప్రజలకు తెలుస్తుండగా, మిగిలిన కార్యాలయాల్లో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి. పాడేరు పేరుకు జిల్లా కేంద్రం అయినా డివిజన్ స్థాయి పాలన సాగుతోందనే అభిప్రాయం వినిపిస్తోంది.

అరకొర వసతులతోనే...

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలో అరకొర వసతులు, చాలీచాలని సిబ్బంది, నిధుల కొరతతో పాలన సాగుతోంది. అమలాపురంలోని డీఆర్డీఏ భవన సముదాయంలో కలెక్టరేట్, జాయింట్ కలెక్టర్ చాంబర్లు, కాన్ఫరెన్సు హాళ్లు ఉన్నాయి. ఇవి మాత్రమే సర్వ హంగులతో రూపుదిద్దుకున్నాయి. అమలాపురం కేంద్రంగా పంచాయతీరాజ్, డీపీవో, డీటీవో, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల కార్యాలయాలను ఏర్పాటు చేశారు. కొన్ని కార్యాలయాల్లో పూర్తిస్థాయిలో ఫర్నీచర్, ఇతర సౌకర్యాల కల్పనకు అధికారులు అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. ఇక జిల్లా కేంద్రానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న ముమ్మిడివరం ఎయిమ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇతర జిల్లా కార్యాలయాలు ఏర్పాటు చేశారు.

అరకొర సిబ్బంది

అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో పూర్తి స్థాయిలో వసతులు ఏర్పాటు చేయలేదు. పలు శాఖలు కార్యాలయాలు అద్దెభవనాల్లోనే నడుస్తున్నాయి. కీలక శాఖల్లో అవసరమైనంతమంది ఉద్యోగులు లేరు. జిల్లా ఏర్పడినప్పటి నుంచి కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు తెరుచుకోలేదు. దీంతో ప్రజలు సరైన సేవలు అందక ఇబ్బంది పడుతున్నారు. జిల్లా ఖజానా కార్యాలయంలో ఏటీవోను రాజంపేటకు బదిలీ చేశారు. అప్పటి నుంచి ఈ పోస్టు ఖాళీగా ఉంది. ముఖ్య ప్రణాళికా కార్యాలయ అధికారి ఐదు నెలల కిందట పదవీ విరమణ చేశారు. ఇంకా ఆ స్థానాన్ని భర్తీ చేయలేదు. జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో ఇద్దరే ఉద్యోగులు ఉన్నారు. డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఒకే గదిలో 10 సెక్షన్ల ఉద్యోగులు కూర్చొని పని చేయాల్సిన పరిస్థితి.

అద్దె భవనాల్లో...

విజయవాడ నగరంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కార్యాలయం ఏర్పాటు చేశారు. సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని మాంటిస్సోరి మహిళా కళాశాలకు మార్చారు. కలెక్టరేట్‌లో సర్వే అండ్ సెటిల్‌మెంట్, డీఆర్ఓ, జేసీ క్యాంపు కార్యాలయం, ప్లానింగ్ విభాగంతో పాటు ఎస్టాబ్లిష్‌మెంట్ సెక్షన్లు మాత్రమే నడుస్తున్నాయి. మిగిలిన జిల్లా స్థాయి కార్యాలయాలన్నీ సింగ్ నగర్‌లో ఎక్కువగా అద్దె భవనాలలో ఏర్పాటు చేశారు.

రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న వారికి చంద్రబాబు భరోసా

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. గత వైసీపీ పాలనలో రేషన్‌కార్డులు లేక జిల్లావ్యాప్తంగా వేలాదిమంది పేదలు పథకాలకు దూరమయ్యారు. ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగి విసిగి పోయారు. వారికి ఇప్పుడు కూటమి ప్రభుత్వం తీపికబురు అందించింది. కొత్త రేషన్ కార్డుల కోసం సోమవారం నుంచి దరఖాస్తులు స్వీకరిస్తోంది. వచ్చే నెలలో అర్హులకు వాటిని మంజూరు చేయనుంది.

ఐదేళ్లుగా పథకాలకు దూరం

వైసీపీ ఐదేళ్ల పాలనలో రేషన్ కార్డులు లేక పేదలు, వృద్ధులు, వితంతువులకు సామాజిక ఫించన్లతోపాటు ప్రభుత్వ పథకాలను పొందలేకపోయారు. ప్రతి దానికీ రేషన్‌కార్డు ప్రామాణికం కావడంతో అనేక ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వం ఉచితంగా అందించే వైద్యసేవలను కూడా పొందలేకపోయారు. ఇంకోవైపు రేషన్ కార్డుల్లో తప్పుగా నమోదైన పేర్లను మార్చేందుకు కూడా గత వైసీపీ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. ఈనేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వారిలో ఆశలు చిగురించారు. అందుకు అనుగుణంగానే ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీకి సిద్ధమైంది.

ఇప్పటికే 20వేల మంది దరఖాస్తు

జిల్లాలో 1,392 రేషన్‌షాపులు ఉండగా వాటి పరి?ధిలో సుమారు 6.68లక్షల కార్డులు ఉన్నాయి. కొత్త వి కోరుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో సుమారు 20వేల మందికిపైగా దరఖాస్తు చేసుకున్నారు. రేషన్ కార్డుల్లో చేర్పులు, మార్పుల కోసం వచ్చినవి మరో ఏడెనిమిది వేల వరకూ ఉన్నాయి. ఈనేపథ్యంలో కూటమి ప్రభుత్వం అటు ప్రజా పంపిణీ వ్యవస్థను మెరుగుపర్చడంతోపాటు కొత్త కార్డుల జారీకి నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నుంచి సచివాలయాల ద్వారా రేషన్ కార్డుల కోసం దరఖాస్తులను స్వీకరించనున్నారు. అనంతరం పరిశీలించి అర్హులను గుర్తిస్తారు. నూతన సంవత్సరంలో అర్హులందరికీ కార్డులు జారీ చేయనున్నారు.

తెలంగాణలో భారీ ఎన్‌కౌంటర్

అడవిలో అలజడి దండకారణ్యం ఒక్కసారిగా దద్దరిల్లుతోంది.. తుపాకుల మోతలతో రక్తమోడుతోంది. పచ్చని అటవీప్రాంతం ఎరుపెక్కుతోంది. ఇటీవల ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతం వరుస ఎన్‌కౌంటర్లతో రక్తసిక్తమయిన విషయం తెలిసిందే.. తాజాగా.. తెలంగాణలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ములుగు జిల్లాలోని చల్పాక సమీప అడవుల్లో మావోయిస్టు %-% గ్రేహౌంబ్స్ బలగాల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి.. ఈ భారీ ఎన్ కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్ట్ పార్టీ కీలక నేత బద్రు ఎన్కౌంటర్‌లో మృతి చెందినట్లు పేర్కొంటున్నారు. ఆయనతోపాటు మృతుల్లో మరికొందరు కీలక నేతలు ఉన్నట్లు తెలుస్తోంది..

సరిగ్గా వారం రోజుల క్రితం ఇద్దరు ఆదివాసీలను ఇన్ఫార్మార్ నెపంతో మావోయిస్టులు హత్య చేశారు. వారం తిరగకముందే.. ఏడుగురు మావోయిస్టులను ఎన్కౌంటర్ లో చనిపోయారు.. ఆదివాసీల హత్య అనంతరం అటవీ ప్రాంతంలో గ్రేహౌండ్స్ బలగాలు భారీ కూంబింగ్ నిర్వహించారు.. ఈ క్రమంలోనే.. చల్పాక సమీప అడవుల్లో పోలీసు జవాన్లకు.. మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. పోలీసులపైకి కాల్పులు జరపడంతో.. గ్రేహౌండ్స్ బలగాలు తిరిగి కాల్పులు జరిపారు. ఘటనాస్థలంలో రెండు %ూఖ%-47 రైఫిల్స్ స్వాధీనం చేసుకున్నారు.. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇల్లందు-నర్సంపేట ఏరియా కమిటీ హతమైనట్లు తెలిపారు.

14 ఏళ్ల తర్వాత..

డిసెంబర్ 2 (రేపటి నుండి) నుంచి 8వ తేదీ వరకు మావోయిస్టు పార్టీ పి.ఎల్.జి.ఏ వారోత్సవాలు నేపథ్యంలో మావోయిస్టులు కీలక భేటీ నిర్వహించారు.. అయితే. ఈ భేటీపై పక్కా సమాచారంతో పోలీసులు చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. 14 సంవత్సరాల తర్వాత వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలో అతి పెద్ద ఎన్కౌంటర్ జరగినట్లు అధికారులు తెలిపారు.

చనిపోయినవారి వివరాలు ..

1. కుర్సం మంగు (35) అలియాస్ భద్రు, అలియాస్ పాపన్న, ఇల్లందు నర్సంపేట ఏరియా కమిటీ సెక్రటరీ గా పనిచేస్తున్నాడు.

2. ఎగోలపు మల్లయ్య(43) అలియాస్ మధు, అలియాస్ కమలాకర్, ఏటూరు నాగారం మహదేవ్‌పూర్ కమిటీ సెక్రటరీగా ఉన్నాడు.

3. ముస్సకి దేవల్ (21) అలియాస్ కరుణాకర్, ఇల్లందు నర్సంపేట ఏరియా కమిటీ సభ్యుడిగా..

4. ముస్సకి జమున (21) ఇల్లందు నర్సంపేట ఏరియా కమిటీ సభ్యురాలిగా ఉన్నారు.

వీరితోపాటు.. 5. జైసింగ్, 6. కిషోర్, 7. కమలేష్, మావోయిస్టు పార్టీ మెంబర్లుగా ఉన్నారు.



NOTICE "

I, G. Ravi, s/o G. Venkateswarlu, residing at **H. No. 83/146,** Shareen Nagar, Kallur, Kurnool,

" The original documents related to my land were lost when I visited the Saptagiri Xerox Center near the Kallur MRO Office to make Xerox copies. Unfortunately, my bag containing the documents was lost

The details of the lost documents are as follows:-

Survey Number: **367/C1E, C1D, C2, C3-** Document Numbers: **20/1962, 22/1962, 1088/1970, 650/1973, 723/1981, 679/1986, 680/1986, 308/1988**

If anyone finds these documents, please return them to me. A suitable reward will be given to the person who returns the documents.

Contact: G. Ravi, **9652827090"83/146,** Shareen Nagar, Kallur, Kurnool,

మహానందిలో భక్తులుసందడి

మహానంది, డిసెంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్): మహానంది పుణ్యక్షేత్రంలో కార్తీక మాసం చివరిరోజు, ఆదివారం,అమావాస్య సందర్భంగా భక్తులతో సందడిగా కనిపిస్తుంది. వేలాది సంఖ్యలో భక్తులు, శ్రీ కామేశ్వరీదేవి, శ్రీ మహానందీశ్వరస్వామి వార్లను దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేపట్టారు. దర్శనం అనంతరం భక్తులు ఆలయ ప్రాంగణాల్లో కార్తీకదీపాలు వెలిగించారు. ఆలయ ప్రాంగణంలోని నాగులకుంట దగ్గర ,గరుడ నంది ఆలయం దగ్గర కార్తీకదీపం వెలిగించారు . భక్తులకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఆలయ అధికారులు ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ,ఏఈఓ ఎరమల మదు,ఏర్పాట్లు చేశారు.

మహా సీఎం రేసు నుంచి తప్పుకున్న ఏక్ నాథ్ షిండే!

మహారాష్ట్ర సీఎం పదవిపై నెలకొన్న ఉత్కంఠ దాదాపు తొలగిపోయినట్టే. తదుపరి ముఖ్యమంత్రి రేసు నుంచి ఏక్ నాథ్ షిండే తప్పుకున్నట్టు ఆయన మాటల ద్వారా అర్థమవుతోంది! బీజేపీ హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకున్నా పాటిస్తానని షిండే స్పష్టం చేశారు.

ప్రస్తుతం ఏక్ నాథ్ షిండే ఆపద్ధర్మ సీఎంగా కొనసాగుతున్నారు. ఇటీవల మహాయుతి కూటమి నేతలు కీలక సమావేశం ఏర్పాటు చేయగా, ఉన్నట్టుండి షిండే అనారోగ్యం పేరిట తన స్వగ్రామం వెళ్లిపోవడంతో ఆ సమావేశం జరగలేదు. దాంతో, సీఎం పదవిపై పీట ముడి పడింది.

ఇవాళ మీడియాతో మాట్లాడిన షిండే.... సీఎం పదవి అంశంపై స్పందించారు. మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరన్నదానిపై రేపు (సోమవారం) నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. "నేను ఇప్పటికే ప్రధాని మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మాట జవదాటనని బేషరతుగా మద్దతు ఇచ్చాను. మహారాష్ట్ర కోసం వారు ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటానని తెలిపాను" అని షిండే వెల్లడించారు.

అంతేకాదు, షిండే తన అస్వస్థత గురించి తొలిసారిగా మాట్లాడారు. అనారోగ్యం నుంచి కోలుకుం టున్నానని, ప్రస్తుతం తన స్వగ్రామం దరే తాంబ్ లో విశ్రాంతి తీసుకుంటున్నానని చెప్పారు. గత రెండున్నరేళ్లుగా విశ్రాంతి తీసుకోకుండా పనిచేశానని, అందుకే ఇప్పుడు అనారోగ్యానికి గురయ్యానని వివరించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి ఘనవిజయం సాధించింది. సొంతంగా బీజేపీ 132 స్థానాల్లో జయకేతనం ఎగురవేసింది. శివసేన (షిండే) 57 స్థానాలతో సరిపెట్టు కుంది. దాంతో, బీజేపీ నేత, గత ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా ఉన్న దేవేంద్ర ఫడ్నవీస్ మహారాష్ట్ర తదుపరి సీఎం రేసులో ముందు నిలిచారు. ఫడ్నవీస్ నే తదుపరి సీఎం చేయాలన్నది బీజేపీ అధిష్ఠానం నిర్ణయంగా తెలుస్తోంది. ఇప్పుడు షిండే వ్యాఖ్యలతో ఫడ్నవీస్ కు ప్రధాన అడ్డంకి తొలగిపోయినట్టే భావించాలి. ఏదేమైనా రేపటితో ఈ సస్పెన్స్ కు తెరపడనుంది.

ఏపీ వక్ఫ్ బోర్డు రద్దు ..

ఆదేశాలు జారీ చేసిన సర్కార్

జీవో -47 ను ఉపసంహరిస్తూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

గత ప్రభుత్వ హయాంలో విడుదల చేసిన జీవోను రద్దు చేస్తూ మైనార్టీ సంక్షేమ శాఖ జీవో-75 జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. గత ఏడాది అక్టోబర్ 21న అప్పటి ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ఏర్పాటు కోసం నామినేట్ చేయబడ్డ సభ్యుల నియామకాల తీరుపై కొందరు రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో, వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎంపిక ప్రక్రియను నిలుపుదల చేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

వివిధ రకాల న్యాయపరమైన సమస్యలు తలెత్తిన కారణంగా వక్ఫ్ బోర్డులో పరిపాలన శూన్యత ఏర్పడిందని, ఈ సమస్యను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం జారీ చేసిన, వివాదాస్పదమైన జీవోను రద్దు చేస్తూ నూతనంగా జీవో నెంబర్ 75 ను జారీ చేసిందని మంత్రి ఫరూక్ తెలిపారు. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ మరియు పరిరక్షణ, మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆ దిశగానే ప్రభుత్వం చర్యలు చేపడుతుందని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు

వాతావరణంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సేంద్రియ వ్యవసాయం చేయండి

మంగంపల్లిలో సేంద్రియ వ్యవసాయంపై రైతన్నలకు శిక్షణ తరగతులు

ఆళ్లగడ్డ డిసెంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్) వాతావరణంలో వస్తున్న మార్పులు ఆహార భద్రత ఆరోగ్యం అనేక సవాళ్లకు పరిష్కార వేదికె సేంద్రియ వ్యవసాయమని వినూత్న ఆగ్రోటిక్ ఎల్.ఎల్.పి మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ బిల్లా రాజేష్ యాదవ్, డి జి ఎం రాజేష్ కుమార్, అసిస్టెంట్ సేల్స్ మేనేజర్ మోహన్, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రశాంత్ లు అన్నారు. ఆదివారం నంద్యాల జిల్లా సంజామల మండల పరిధిలోని మంగంపల్లి గ్రామంలో సేంద్రియ వ్యవసాయం సేంద్రియ ఎరువులు వాటి ఉపయోగాలపై రైతన్నలకు నిర్వహించిన శిక్షణ శిబిరంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా రైతు సోదరులతో వారు మాట్లాడుతూ పంటలలో సేంద్రియ ఎరువులు వాడటం ద్వారానే అధిక దిగుబడులు సాధించవచ్చు అని సూచించారు. రైతులు దుక్కిలో సేంద్రియ ఎరువులు తప్పనిసరిగా వాడాలన్నారు. సేంద్రియ ఎరువుల ద్వారానే పంటలను కాపాడుకోవచ్చు అన్నారు.

"వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారి రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్ జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , టర్బో కే జి ఎఫ్6, రోషిని, ఉజ్వల్ , త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%ఎస్15%), అవనీ న్యూట్రిసోల్ కే ఎం ఎస్-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్,

సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రైతులు సాగు చేస్తున్న పంటలను పరిశీలించి అధిక దిగుబడులు సాధించేందుకు సలహాలు సూచనలు రైతన్నలకు ఇచ్చారుఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతు సోదరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కాసింతల పుణ్యక్షేత్రంలో గంగ హారతి

ఆళ్లగడ్డడిసెంబరు1 (రిపబ్లిక్) కార్తీక మాసం చివరి రోజు ఆదివారం అమావాస్య సందర్భంగా ఆళ్లగడ్డ కాశింతల క్షేత్రంలో శివాలయములో శివునికి ఈరోజు రాత్రి 6 గంటల నుండి అన్నముతో అభిషేకం జరుగును. మరియు గంగా హారతి నిర్వహించుచున్నారు కావున ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన భక్తులందరికీ రాత్రి టిఫిన్ ఏర్పాటుచేసామన్నారు. నేడు సోమవారము పాడ్యముతో కూడినది కావున కాసింతల క్షేత్రానికి వచ్చిన భక్తులందరికీ ఉదయం అల్పాహారం ఏర్పాటు చేసామన్నారు.

అనంత విద్యాసంస్థల్లో డిసెంబర్ 6న జాబ్ మేళా

ఆళ్లగడ్డ డిసెంబరు1 (రిపబ్లిక్ న్యూస్) ఈనెల 6న అనంత డిగ్రీ కళాశాల ఆవరణంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు విద్యాసంస్థల అధినేత అనంత రామ సుబ్బారెడ్డి అన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, స్థానిక శాసనసభ్యులు భూమా అఖిలా ప్రియ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని స్థానిక అనంత డిగ్రీ కళాశాల నందు డిసెంబర్ 06న జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు కళాశాల కరెస్పాండంట్ అనంత రామసుబ్బారెడ్డి ఈ మేరకు శుక్రవారం జాబ్ మేళాకు సంబంధించిన ఫ్లైయెర్ ను ఆవిష్కరించారు. ఈ జాబ్ మేళాలో 3 ప్రైవేటు కంపెనీలు అమర రాజా ఎనర్జీమోబిలిటీ ఎల్ టి డిఫ్యూచర్ ప్రాపర్టీ, ఔరోభిందో ఫార్మా నాప్స్ రోల్ చెందిన ప్రతినిధులు పాల్గొంటారని తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో పాల్గొనుటకు పదవ తరగతి, ఐటిఐ, డిప్లొమా, ఇంటర్, డిగ్రీ, బి.టెక్, పీజీ పూర్తిచేసిన అభ్యర్థులు అర్హులన్నారు. ఇంటర్వ్యూకు పాల్గొనే అభ్యర్థులు రెజ్యూమ్, ఆధార్ కార్డ్ జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజు ఫోటో, విద్యా అర్హత పత్రాలు తీసుకోని రావాలని తెలిపారు. దీనికి సంబంధించిన ఇతర వివరముల కొరకు 8790895790, 9701303790 నెంబర్లకు లేదా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏపీ గవర్నమెంట్ డాట్ ఇన్ సంప్రదించాలని తెలియజేశారు.

ఎయిడ్స్ నివారణకు అవగాహనే ప్రథమ ఆయుధం

ఎయిడ్స్ వ్యాధిని అరికట్టేందుకు కృషి చేద్దాం
ఎయిడ్స్ రహిత సమాజం నెలకొల్పుదాం
చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ

ఆళ్లగడ్డ డిసెంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్)
ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండటమే ప్రథమ ఆయుధమని చైతన్య ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు వర్ధనా చారి పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగాఆదివారంఆళ్లగడ్డ లో డా బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవెలప్మెంట్ సొసైటీ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆళ్లగడ్డ లో అవగాహన మరియు ర్యాలీనిర్వహించారు.

ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టరు మరియు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, దిశ ఆదేశాల మేరకు ఆదేశాల ప్రకారము ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవెలప్మెంట్ సొసైటీ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో హెచ్ ఆర్ జి ఎస్లతో ఆశ వర్కర్లు సహకారం తో హెచ్ఐవి,ఎయిడ్స్ పై ర్యాలీ అవగాహన కార్యక్రమము ర్యాలీ లో పట్టణ ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ వైద్యులు నరసింహ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డా బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల హెల్త్ కార్యకర్త విజయ, ప్రాజెక్ కోఆర్డినేటర్ వర్ధనచారి పాఠశాల ఆవరణం లో

మానవహారం , ప్రతిజ్ఞ చెయ్యడం జరిగింది.చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవెలప్మెంట్ సొసైటీ స్వచ్ఛంధ సంస్థ సిబ్బంది హెచ్ఐవి /ఎయిడ్స్ పై ర్యాలీ, మానవహారం,అవగాహన కల్పించారుఈ కార్యక్రమం లో హెచ్ ఐ వి ఏ విదంగా వస్తుంది,పరీక్షలు ఎక్కడ నిర్వహిస్తారు, హెచ్ ఐ వి వ్యాధిగ్రస్తులకు ఏ ఆర్ టి మందులు ఎక్కడ దొరుకుతాయి, హెచ్ ఐ వి సోకిన గర్భవతి నుంచి బిడ్డకు రాకుండా మందులు ఉపయోగించి రక్షించవచ్చు అనే విషయాలపై , 2017 హెచ్ఐవి యాక్ట్ హెచ్ఐవి సమాచార నెంబర్ టోల్ ఫ్రీ 1097 పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు,

రేషన్ బియ్యం అక్రమ రవాణాపై పోలీసుల విచారణ.

వెలుగోడు డిసెంబర్ 1 రిపబ్లిక్ న్యూస్ వెలుగోడు ఎంపిపి లాలం రమేష్ ని ఎస్ఐ విష్ణు నారాయణ ఆదివారం నాడు అదుపులో తీసుకొని అక్రమ రేషన్ రవాణాపై విచారణ జరిపారు ఈ సందర్భంగా ఆయన

మాట్లాడుతూజి

రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉక్కు పాదం మోపుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే వెలుగోడు వైఎస్ఆర్సిపి ఎంపీపీ, జగదాంబ రైస్ మిల్లు యజమాని లాలం రమేష్ ను అదుపులోకి తీసుకున్నామన్నారు . నవంబర్ 8వ తేదీ జగదాంబ రైస్ మిల్లులో రేషన్ బియ్యం అక్రమ నిల్వలు ఉన్నాయన్న సమాచారంతో రైస్ మిల్లులో తనిఖీలు చేశామన్నారు. ఆరోజు పట్టుబడిన బియ్యం, రేషన్ బియ్యం అని రెవెన్యూ అధికారులు నిర్ధారణ చేశారని తెలిపారు. రేషన్ బియ్యం రవాణా కేసులో వెలుగోడు పోలీస్ స్టేషన్ లో లాలం రమేష్ పైన కేసు నమోదు చేశామన్నారు. ఇందులో భాగంగా అక్రమ రేషన్ రవాణాకు సంబంధించి విచారణ చేపట్టామన్నారు.

అంతరించిపోతున్న అడవి బిడ్డలు, కాపాడుకోవడం మన బాధ్యత:- జాతీయ బీసీల కార్యదర్శి డాక్టర్ బత్తుల. సంజీవ రాయుడు

పాములపాడు డిసెంబర్ 1 (రిపబ్లిక్ న్యూస్) కార్తీక మాసంలో చివరి రోజు అయిన ఆదివారం నాడు బైర్లూటీలో గిరిజన తండాలో ఎస్టిటిఎఫ్ స్టేట్ టీచర్ ట్రైబల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సామూహిక వనభోజనాలు గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జవహర్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ బీసీల కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీవరాయుడు మాట్లాడుతూ అడవి తల్లి బిడ్డలు చెంచులు ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని, పిల్లలను చదివించాలని, ఇండ్ల మధ్య పండ్ల మొక్కలు అయినా జామ, సపోటా,నిమ్మ, సీతాఫలం మొదలగునవి పెంచాలని చెంచుల జనాభా అంతరించి పోతున్నదని కాబట్టి వీరి సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని తాగునీరు, విద్యుత్తు,అంతర్గత రోడ్లు,విద్య, వైద్యం, ఉపాధి విషయంలో వసతులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇందులో పాల్గొన్నవారు. తెలుగంగ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, తాండా సర్పంచ్, గిరిజన నాయకుడు అంకన్న, నాగేశ్వరరావు నాయక్, ముద్రగడ శ్రీనివాసరావు, మరియు 500 మంది చెంచు స్త్రీలు, పురుషులు పిల్లలు పాల్గొన్నారు. గిరిజన పిల్లలు పాటల ద్వారా, నాట్యము ద్వారా, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు బృందంలో నిహారిక, లావణ్య, గీతామాధురి, పావని, తస్లీమా, ప్రతిభ మరియు వి.నాగమ్మ, బి.పెద్ద నాగమ్మ. ఉమామహేశ్వరి, వీర నాగమ్మ, బి.నాగమణి, డి.నాగలక్ష్మి, బ్రాహ్మణి, శివమ్మ, తదితరులు పాల్గొన్నారు

కార్తీక మాసం.. సిద్ధేశ్వరుడి కానుకలు రూ 1.66 లక్షలు

ఓంకార క్షేత్రంలో హుండీ లెక్కింపు

బండి ఆత్మకూరు, డిసెంబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):- నల్లమల అటవీ ప్రాంతంలోని శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్ధేశ్వర స్వామి వెలసిన ఓంకార క్షేత్రంలో ఆలయ అధికారులు హుండీ లెక్కించారు.కార్తీక మాసం కోసం ఏర్పాటుచేసిన తాత్కాలిక హుండీలను ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగ ప్రసాద్

భక్తులతో కలిసి కార్తీక మాసం చివరి రోజు ఆదివారం హుండీ లెక్కింపు చేపట్టారు. హుండీ లెక్కింపు కార్యక్రమం నంద్యాల డివిజనల్ పర్యవేక్షణ అధికారి హరిచంద్ర రెడ్డి పర్యవేక్షించారు. కాగా కార్తీక మాసంలో ఓంకార సిద్ధేశ్వరుడికి భక్తులు సమర్పించిన కానుకలు రూ 1.66 లక్షల 151 రూపాయలు వచ్చాయని ఈవో తెలిపారు.హుండీ లెక్కింపులో ఆలయ అర్చకులు మల్లికార్జున,వివిధ గ్రామాలకు చెందిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజం కోసం పాటుపడదాం - డాక్టర్ భావన

బండి ఆత్మకూరు, డిసెంబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):- ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ భావన సూచించారు. ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని ఆమె వైద్య సిబ్బందితో కలిసి స్థానిక ఆరోగ్య కేంద్రం నుంచి ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెచ్ఐవి వైరస్ ఎక్కువ శాతం లైంగిక సంపర్కం వల్లే వ్యాప్తి చెందుతుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు చాలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఎయిడ్స్ వ్యాధి నివారణ కోసం ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు యాంటీ రెట్రో వైరల్ తెరపి క్రమం తప్పకుండా మందులు తీసుకుంటే ఇబ్బందులు ఉండవన్నారు. కుటుంబ పరంగా, ఆరోగ్యపరంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏకశిలా అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

బండి ఆత్మకూరు, డిసెంబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):- మండల పరిధిలోని పెద్దదేవలాపురం సమీపంలో వెలసిన శ్రీ ఏకశిలా అభయాంజనేయ స్వామి వారిని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దర్శించుకున్నారు. పర్వదినం ఆదివారం అమావాస్య రోజున ఆయన శ్రీ ఏకశిలా అభయాంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపించారు. పూజలనంతరం ఎమ్మెల్యే కు అర్చకులు ఆశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ

నిర్వాహకులు శివరాజు నాయక్ ఆలయ మర్యాదలతో సత్కరించి మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి నాయకులు బొల్లవరం మల్లేశ్వర రెడ్డి, నామ మనోహర్ బాబు,నానుగొండ కృష్ణ రెడ్డి, దిష్యు రామలింగం, శివ ప్రసాద్, రమణ, పెద్ద స్వామి వివిధ గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చలో విజయవాడ "హైందవ శంఖారావం" సభను విజయవంతం చేద్దాం

మహానంది, డిసెంబర్ 1, (రిపబ్లిక్ న్యూస్):-

మన దేవాలయాలను మనమే రక్షించకుందామని నిత్యానంద భారతి స్వామి తెలిపారు.ఆదివారం సాయంత్రం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని రామాలయంలో హైందవ శంఖారావం సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ దేవాలయాలలో అన్యమతస్తులను తొలగించాలని,హిందువులే ఉద్యోగం నిర్వహించాలన్నారు.వచ్చేనెల జనవరి 5వ తేదీన విజయవాడలో జరిగే హైందవ శంఖారావం భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యకరిని మార్తల జనార్దన్ రెడ్డి,జిల్లా సంపర్గ్ ప్రముఖ్ భూమా దస్తగిరి రెడ్డి,వి హెచ్పి ఖండ సేవా సేవా ప్రముఖ మునీశ్వర్ రెడ్డి,ఎస్ ఎస్ ఎఫ్ మండల కన్వీనర్ శ్రీనివాసులు,ఖండ కార్యవహ చిన్న కాశయ్య,వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల ద్వారా నాయకత్వ లక్షణాలు

మహానంది, డిసెంబర్ 1 , (రిపబ్లిక్ న్యూస్): విద్యార్థులు విద్యార్థి దశ నుంచే సేవా కార్యక్రమాలు అలవర్చుకోవడం ద్వారా నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని వ్యవసాయ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జయలక్ష్మి తెలిపారు. జాతీయ సేవా పథకం కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు అల్లినగరం గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కళాశాల ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో తమ వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఎయిడ్స్ రహిత జిల్లాగా మార్చాలి.

ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు భరోసానిచ్చి అవగాహన కల్పించాలి.

యాంటీరెట్రోవైరల్ డ్రగ్స్ 3 నెలలు తీసుకుంటే పెన్షన్ మంజూరు.

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ.

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

నంద్యాల ప్రతినిధి, డిసెంబర్ 01, రిపబ్లిక్ న్యూస్ ::

నంద్యాల జిల్లాను ఎయిడ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు సంబంధిత పేషెంట్లకు ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తూ మెరుగైన చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వైద్యాధికారులను సూచించారు. ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి దినోత్సవ సందర్భంగా ఆదివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, ఎయిడ్స్ కంట్రోల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన భారీ ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. సర్వజన వైద్యశాల నుండి ఎస్బిఐ కాలనీ సర్కిల్ వరకు నిర్వహించిన ర్యాలీలో కలెక్టర్ తో పాటు డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, అడిషనల్ డీఎంహెచ్ఓ, టీబీ, లెప్రసి, ఎయిడ్స్ జిల్లా అధికారి డాక్టర్ శారదాబాయి డిసిహెచ్ఎస్ డా.జఫ్రూళ్ల, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, పారామెడికల్ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, వివిధ కాలేజీల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి నివారణకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లాలో 84 ప్రభుత్వ వైద్యశాలలు ఉన్నాయని ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు చేయించుకుని ఏఆర్టి మందులను వినియోగించాలన్నారు. యాంటీరెట్రోవైరల్ థెరపీ (ఏ ఆర్ టి) అనేది హెచ్ ఐ వి చికిత్సకు ఉపయోగించే మందులు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉన్నాయని వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు తీసుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండన్నారు. కుటుంబ పరంగా, ఆరోగ్యపరంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. తల్లి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తురాలైన బిడ్డకు సోకకుండా డాక్టర్లు, సంబంధిత వైద్య సిబ్బంది అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్లలో వ్యాధిగ్రస్తులకు అన్ని మందులు ఇస్తూ ఇతర వ్యక్తులు సోకకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కలెక్టర్ తెలిపారు. మూడు నెలలు నిరంతరాయంగా యాంటీరెట్రోవైరల్ డ్రగ్స్ తీసుకున్నట్లయితే సంబంధిత వ్యక్తులకు పెన్షన్ కూడా మంజూరు చేస్తున్నామన్నారు. అలాంటి వారు ఎవరైనా ఉంటే గుర్తించి ప్రతిపాదించాలని వైద్య శాఖ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు. ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి జిల్లాను ఎయిడ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ర్యాలీ అనంతరం ప్రభుత్వ వైద్య శాల కాన్ఫరెన్స్ హాల్లో సిబ్బందికి ఎయిడ్స్ రోగ బాధితులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ.

నేడు పిజిఆర్ఎస్ ద్వారా ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ.

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

నంద్యాల ప్రతినిధి, డిసెంబర్ 01, రిపబ్లిక్ న్యూస్ :: నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో నేడు "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పిజిఆర్ఎస్)" ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

జిల్లాలో 04 ప్రాంతాలలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహణ

అసాంఘిక, సంఘ విద్రోహశక్తుల ఆట కట్టించి నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్య

సరైన ధృవపత్రాలు లేని సుమారు 31 మోటార్ సైకళ్ళు సుమారు 300 కేజీ బెల్లం 80 లిటర్ల నాటు సారాయి స్వాధీనం

-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

నంద్యాల క్రైం, డిసెంబర్ 1, (రిపబ్లిక్ న్యూస్): జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నేడు తెల్లవారు జామున పోలీసు అధికారులు వారి సిబ్బంది బృందాలుగా ఏర్పడి నంద్యాల జిల్లాలోని 04 ప్రాంతాలలో అనగా డోన్ సబ్ డివిజన్ అవుకు పోలీసు స్టేషన్ పరిదిలోని కొండమనాయునిపల్లె గ్రామం, ఆళ్లగడ్డ సబ్ డివిజన్ సంజామాల పోలీసు స్టేషన్ పరిదిలోని ఆల్వకొండ గ్రామం, నంద్యాల సబ్ డివిజన్ పాణ్యం పోలీసు స్టేషన్ పరిదిలోని సుగాలిమెట్ట గ్రామం,ఆత్మకూరు సబ్ డివిజన్ వెలుగోడు పోలీసు స్టేషన్ పరిదిలోని రేగడగూడూరు గ్రామంలో ఏకకాలంలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానితులు, నేరచరిత్ర గలవారు ఇళ్లలో సోదాలు నిర్వహించి సరైన ధృవపత్రాలు లేని సుమారు 31 మోటార్ సైకళ్ళు సుమారు 300 కేజీ బెల్లం 80 లిటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకోవడంతో పాటు సుమ్మరు 1000 లీటర్ల బెల్లం ఊటను పారబోయడం జరిగింది. అనంతరం ఆయా గ్రామాలోని నేరచరిత్ర గల వారికి,రౌడీషీటర్లు, సస్పెక్ట్ లకు గ్రామాలలో ఎలాంటి అల్లర్లు ,గొడవలు పాల్పడకుండా ఐకమత్యంతో ఉంటూ సత్ ప్రవర్తనతో మెలగాలని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కౌన్సిలింగ్ నిర్వహించి, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుంటే అటువంటి వారి సమాచారాన్ని పోలీసులకు అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని పోలీసు అధికారులు తెలిపారు. ఈ కార్యాక్రమంలో 05 ఇన్స్పెక్టర్లు, 12 మంది సబ్ ఇన్స్పెక్టర్లు, 100 మంది పోలీసు సిబ్బంది, క్యూఆర్ టీం పోలీసులు పాల్గొన్నారు.

అహోబిల క్షేత్రంలో కృష్ణవేణి సంగీత నీరా జనం

పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా

ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియా

ఆళ్లగడ్డ డిసెంబర్ 1 రిపబ్లిక్ న్యూస్: దేశంలోనే ప్రముఖ వైష్ణవ అహోబిల పుణ్య క్షేత్రం దిగువ అహోబిలం లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం లో

కృష్ణవేణి సంగీత నిరాజనం అహోబిలంలో ఆదివారం సాయంత్రంకేంద్ర పర్యాటక మరియు సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పర్యాటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సంగీత నాటక అకాడమీ సంయుక్తంగా మొట్ట మొదటి సారిగా దిగువ అహోబిలంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో విదూషి విద్వన్మణి కుమారి దీపిక వరదరాజన్ గారి చే " కృష్ణవేణి సంగీత నీరాజనం" కార్యక్రమం..నిర్వహించారు.

కృష్ణా నది కు ఉపనదిగా అహోబిలం లో పుట్టిన భవనాశిని నది పురాణ ప్రసిద్ధి చెందిందని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియా అన్నారు.కృష్ణవేణి సంగీత నీరాజనం కచేరి ఆధ్వర్యంలో విధుషి కుమారి దీపిక వరదరాజన్ %ఉ%బృందం లో పాల్గొన్న కలెక్టర్ రాజకుమారి గనియా, జాయింట్ కలెక్టర్ అనురాగ్ మీనా,ఎమ్మెల్యే శ్రీమతి భూమా అఖిల ప్రియా ,ఆళ్లగడ్డ తాసిల్దార్ రత్నకుమారి,ప్రధానార్చకులు శ్రీడాంబి వేణుగోపాలస్వామి,అహోబిలం దేవస్థానం సిఎఓ రామ్మోహన్,నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

హెచ్ఐవితో జీవిస్తున్న వ్యక్తులు అధైర్యపడవద్దు

ఏ.ఆర్.టి. మందులు సక్రమంగా వాడి, జీవితకాలం పెంపొందించుకోండి.

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా.

రోగిని ద్వేషించకూడదు రోగాన్ని మాత్రమే ద్వేషించాలి.

జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి.

కర్నూలు, డిసెంబర్ 01, రిపబ్లిక్ న్యూస్ :: హెచ్ఐవితో జీవిస్తున్న వ్యక్తులు అధైర్యపడవలసిన అవసరం లేదని, ఏ.ఆర్.టి. మందులు సక్రమంగా వాడడం ద్వారా జీవితకాలం పెంపొందించుకోవటంతో పాటు, ఆరోగ్యంగా జీవించవచ్చని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.

ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ డే - 2024 సందర్భంగా జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్ నుండి రాజ్ విహార్ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా , జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి ప్రారంభించారు..'టేక్ ది రైట్స్ పాత్' అన్న నినాదంతో ర్యాలీ ని నిర్వహించారు..

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రపంచ ఎయిడ్స్ దినాన్ని "హక్కుల మార్గాన్ని అనుసరించండి - నా ఆరోగ్యం, నా హక్కు" అనే నినాదంతో నిర్వహించుకోవడం జరుగుతోందని తెలిపారు. హెచ్.ఐ.వి. తో జీవిస్తున్న వారికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏ.ఆర్.టి. కేంద్రాలు, లింక్ ఏ.ఆర్.టి. కేంద్రాల ద్వారా ఉచితంగా మందులు అందచేయటంతో పాటు, అవసరమైన సీడీ4 మరియు వైరల్ లోడ్ పరీక్షలు కూడా ఉచితంగా నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ఏ.ఆర్.టి. మందులు క్రమం తప్పకుండా ప్రతిరోజూ వాడాలని, అవగాహనా రాహిత్యంతో సక్రమంగా మందులు వాడని వారి ఇళ్ల వద్దకు క్షేత్ర స్థాయి సిబ్బందిని పంపి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు..

జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ హెచ్.ఐ.వి. తో జీవిస్తున్న వ్యక్తులకు కూడా సమాజంలోని ఇతర వ్యక్తుల మాదిరిగా సమాన హక్కులు ఉన్నాయన్నారు.. హెచ్.ఐ.వి. వ్యాధిని దూరం చేయాలని, హెచ్.ఐ.వి. తో జీవిస్తున్న వారిని ఆదరించాలని తెలిపారు.

సమాజంలో రోగిని ద్వేషించకూడదని రోగాన్ని మాత్రమే ద్వేషించాలని సూచించారు..

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.భాస్కర్ మాట్లాడుతూ తల్లి నుండి బిడ్డకు సంక్రమణ, వైరల్ లోడ్ పరీక్షల సేవలకు గుర్తింపుగా మన జిల్లాకు ఉత్తమ సేవల అవార్డు లు లభించాయని తెలిపారు..ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా నిర్వహించే అవగాహనా కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా డిసెంబరు 15వ తారీకు వరకు కొనసాగుతాయని తెలిపారు.

మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు మాట్లాడుతూ హెచ్.ఐ.వి తో జీవిస్తున్న వారు ఆత్మన్యూనత భావానికి గురి కావలసిన అవసరం లేదని, తెలిసి తెలియక హెచ్.ఐ.వి. బారిన పడినంత మాత్రాన కుంగిపోవలసిన పని లేదని, సమాజంలో అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వ అధికారులు కృషి చేస్తారని, అందువల్ల హెచ్.ఐ.వి.తో జీవిస్తున్న వారు ధైర్యంగా ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం డి పి ఎమ్ఓ డాక్టర్ ఉమ, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, జిల్లా మలేరియా అధికారి నూకరాజు, ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ రఘురాం, ఎన్సిసి 3%తీ౯% ఆఫీసర్ గీతాంజిని, డి ఎస్ డి ఓ భూపతి, జిల్లా ఎయిడ్స్ నివారణ విభాగం క్లస్టర్ ప్రోగ్రాం అధికారి వెంకట రత్నం, ఎన్ హెచ్ ఎం డి పి ఓ విజయ రాజు, వైద్య, ఆరోగ్య శాఖ డిఇ ఎం ఓ శ్రీనివాసులు, చంద్ర శేఖర్ రెడ్డి, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఢీ ఆర్ పీ నాగరాజు, ప్రభుత్వ నర్సింగ్ కాలేజి, గీతాంజలి నర్సింగ్ కాలేజి, సిల్వర్ జూబిలీ కాలేజి, గవర్నమెంట్ డిగ్రీ కాలేజి ఫర్ మెన్, కే వీ ఆర్ కాలేజి, ఉస్మానియా, శంకరాస్ కాలేజి విద్యార్థులు ఎన్ ఎస్ ఎస్, ఎన్ సీ సీ వాలంటీర్లు, రెడ్ రిబ్బన్ క్లబ్ సభ్యులు, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం, విజయ మహిళా మండలి, ఎస్ ఆర్ ఈ డి ఎస్, వి హెచ్ ఎస్ స్వచ్ఛంద సంస్థల సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com